ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

03.08.2024 సమయం13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్ర బడ్జెట్ సమావేశాల తర్వాత శాసనసభ , శాసనమండలి నిరవధికం గా వాయిదా పడ్డాయి. ఈ సమావేశాల్లో మొత్తం ఐదు బిల్లులను ఆమోదించారు.
2. రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 12 రోజుల అమెరికా, దక్షిణ కొరియా పర్యటనకు ఈ ఉదయం బయలుదేరివెళ్ళారు.
3. సంస్కరణలతో వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేస్తూ రైతుల జీవన ప్రమాణాలను మెరుగు పరిచే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ చెప్పారు.
4. ఈనెల చివరి నాటికి నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇళ్లు యుద్ధ ప్రాతిపదికన , ప్రతి గ్రామానికి ఇస్తామని రాష్ట్ర రెవెన్యూ , గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.

**LEGISLATURE ADJOURNED**

రాష్ట్ర బడ్జెట్ సమావేశాల తర్వాత శాసనసభ , శాసనమండలి మండలి నిరవధిక వాయిదా పడ్డాయి. ఈ సమావేశాల్లో రెండు అంశాలపై లఘు చర్చ నిర్వహించగా ఐదు బిల్లులను ఆమోదించారు. శాసనసభ మొత్తం 9 రోజుల్లో.. 65 గంటలకు పైగా నిర్వహించగా , శాసనమండలి 6 రోజుల్లో 20 గంటలపాటు జరిగింది. శాసనసభలో సభ్యులు 132 ఉపన్యాసాలు చేయగా , మండలిలో సభ్యులు 45 ఉపన్యాసాలు చేశారు. ప్రతిపక్ష బీఆర్ఎస్ సభ్యులు రెండు గంటల 16 నిమిషాలు సభ కార్యకలపాలకు అంతరాయం కల్పించారు.

EDITOR

**CM-US TOUR**

ముఖ్యమంత్రి A రేవంత్ రెడ్డి 12 రోజుల అమెరికా , దక్షిణ కొరియా పర్యటనపై బయలుదేరివెళ్ళారు. రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించాలనే ప్రధాన ఉద్దేశ్యంతో ఈ తెల్లవారుఝామున బయలుదేరివెళ్ళారు. అధికారుల సమాచారం మేరకు ఈ పర్యటనలో పలువురు పారిశ్రామిక వేత్తలు, వివిధ సంస్థల సీఈవోలతో ముఖ్యమంత్రి సమావేశమై, ఈ నెల 14వ తేదిన రాష్ట్రానికి తిరిగి వస్తారు. పరిశ్రమల విభాగం ఉన్నతాధికారులు కూడా ఆయన వెంట పర్యటిస్తున్నారు. పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు రేపు ఉదయం బయలుదేరి అమెరికాలో ముఖ్యమంత్రి బృందాన్ని కలుస్తారు. గత జనవరిలో ముఖ్యమంత్రి దావోస్ ప్రపంచ ఆర్థిక ఫోరం సమావేశాలకు హాజరు కాగా , ఇప్పుడు రెండో వ్యాపార పర్యటనకు వెళ్లారు.
...MSL

**OSMANIA HOSPITAL**

హైదరాబాద్‌లోని ఉస్మానియా ఆస్పత్రికి కొత్త భవనం నిర్మించి , ప్రస్తుత భవనాన్ని వారసత్వ భవనంగా మారుస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. హైదరాబాద్ నగర అభివృద్ధి , హైడ్రాపై నిన్న శాసనసభలో జరిగిన స్వల్పకాలిక చర్చలో ముఖ్యమంత్రి సమాధానమిస్తూ...ఈ విషయం తెలియజేశారు. పాత భవనాన్ని కూల్చివేసి కొత్త భవనాన్ని నిర్మించాలని గత బీఆర్ఎస్ ప్రభుత్వం భావించగా , వారసత్వ భవనాల కూల్చివేత సరికాదంటూ కొంతమంది చరిత్రకారులు న్యాయస్థానాన్ని ఆశ్రయించడంతో , న్యాయస్థానం స్టే విధించింది. దీంతో ఈ ఆస్పత్రిని అలానే ఉంచి , గోషామహల్ పోలీస్ క్వార్టర్స్ లోని 30 ఎకరాల స్థలంలో కొత్త భవనాన్ని నిర్మించాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించింది.

EDITOR

**NET-2024**

జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్ , విశ్వవిద్యాలయాల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులకు పోటీ పడేందుకు, పీహెచ్డీ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే యూజీసీ నెట్ పరీక్షల షెడ్యూల్ ను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఎన్టీఏ విడుదల చేసింది. సబ్జెక్టుల వారీగా ఈ నెల 21 వ తేది నుంచి వచ్చే నెల నాలుగో తేది మధ్య సీబీటీ విధానంలో పరీక్షలు నిర్వహిస్తామని పేర్కొంది. వివరాలకు ugcnet.nta.ac.in లో చూడాలని సూచించింది. కాగా , ఏ ఏడాది జూన్ లో నిర్వహించిన నెట్ పరీక్షల్లో అవతవకవలు జరగడంతో ఎన్టీఏ ఆ పరీక్షలను రద్దు చేసిన విషయం తెలిసిందే.

PN

**SAMPOORN ABHIYAN- BYTE**

ఇంటింటికి వెళ్లి పోషణకాహార లోపానికి గురైన గర్భవతులకు , బాలింతలకు నూరు శాతం పోషకాహారం అందిస్తున్నామని, భూపాల్ పల్లి జిల్లా మహాదేవపూర్ సిడిపిఓ రాధిక చెప్పారు. సంపూర్ణత అభియాన్ పథకం అమలుపై ఆకాశవాణి ప్రతినిధి సౌమ్యతో ఆమె మాట్లాడుతూ...

**BYTE**

## PM - AGRI ECONOMIST:

32వ అంతర్జాతీయ వ్యవసాయ ఆర్థికవేత్తల సదస్సు (ఐసీఏఈ)ను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ న్యూ ఢిల్లీలో ఈ రోజు ప్రారంభించారు. 65 ఏళ్ల తర్వాత మన దేశంలో ఈ సదస్సు జరుగుతోంది. ఈ సందర్భంగా మోదీ సదస్సును ఉద్దేశించి మాట్లాడుతూ... వ్యవసాయ రంగాన్ని సంస్కరణలతో బలోపేతం చేస్తూ రైతుల జీవన ప్రమాణాలను మెరుగు పరిచే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. వ్యవసాయ రంగం కేంద్ర ప్రభుత్వ ఆర్థిక విధానానికి కేంద్రబిందువుగా ఉందని అన్నారు. భారత్ ప్రపంచ ఆహార భద్రతకు , పోషకాహార భద్రతకు సంబంధించి పరిష్కారాలు చూపడంలో నిమగ్నమై ఉందని , చిరుధాన్యాలు, పప్పుధాన్యాలు పాలు, సుగంధద్రవ్యాల అతి పెద్ద ఉత్పత్తిధారిగా ఉందని అన్నారు.

NSD

**PONGULETI**

ఈనెల చివరి వరకి నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇళ్లు యుద్ధ ప్రాతిపదికన ప్రతి గ్రామానికి ఇస్తామని రాష్ట్ర రెవెన్యూ , గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు . భూపాల్ పల్లిలోని గాంధీ నగర్ లో మంత్రులు శ్రీధర్ బాబు, ధనసరి అనసూయ స్థానిక శాసన సభ్యుడు గంట సత్యనారాయణ రావు వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్యతో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాలలో మంత్రి పాల్గొన్నారు. తమ ప్రభుత్వం చెప్పిన మాట ప్రకారం రైతు రుణమాఫీ చేసిందని, రైతు భరోసా కూడా ఇస్తుందని చెప్పారు. గత ప్రభుత్వం తెచ్చిన ధరణి వల్ల ప్రజలు ఇబ్బందులకు గురయ్యారని మంత్రి పేర్కొన్నారు.

PTC, Hanmkonda

**WEATHER UPDATE**

రుతుపవనాల ప్రభావంతో రాష్ట్ర వ్యాప్తంగా పలుచోట్ల ఈ రోజు , రేపు తేలికపాటి నుండి ఓ మోస్తారు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలియజేసింది. ఆదిలాబాద్ , కొమరంభీం ఆసిఫాబాద్ , మంచిర్యాల్, నిర్మల్, నిజమాబాద్, జగిత్యాల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, కామారెడ్డి జిల్లాలకు రేపు వాతావరణ శాఖ ఎల్లో హెచ్చరిక జారీ చేసింది.

PN

**PROJECTS-ROUNDUP**

గత పది రోజుల్లో కురిసిన వర్షాలకు రాష్ట్రంలోని జలశయాల్లోకి ఎగువ నుంచి భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. జురాల, సుంకేశుల నుంచి శ్రీశైలం జలాశయంలోకి నాలుగు లక్షల 50 వేల క్యూసెక్కుల వరదనీరు వస్తుండటంతో 10 గేట్లు 20 అడుగుల మేర ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం పూర్తి స్థాయి నీటి మట్టం 885 అడుగులు కాగా.. ప్రస్తుతం అది సుమారు 883 అడుగులకు చేరింది. కాగా, కుడి ,ఎడమ జల విద్యుత్ కేంద్రాలలో విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతోంది. ఎగువన శ్రీశైలం నుంచి వస్తున్న భారీ వరదతో నాగర్జున సాగర్ జలాశయంలో నీటిమట్టం క్రమంగా పెరుగుతోంది. నాగార్జున సాగర్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా.. ప్రస్తుతం అది సుమారు 558 అడుగులకు చేరుకుంది. తాగు , సాగు

నీటి అవసరాల కోసం నాగర్జున సాగర్ నుంచి సుమారు 30 వేల క్యూసెక్కుల నీటిని అధికారులు దిగువకు వదులుతున్నారు. గోదావరి పరివాహక ప్రాంతంలోని శ్రీరాం సాగర్ జలాశయంలోకి వరద కొనసాగుతోంది. శ్రీరాం సాగర్ పూర్తి నీటిమట్టం 1091 అడుగులు కాగా , ప్రస్తుత నీటిమట్టం 1079 అడుగులకు చేరింది. నిర్మల్ లోని కడెం జలాశయంలోకి 8 వేల 369 క్యూసెక్కుల వరద నీరు వస్తుండటంతో రెండు గేట్లు ఎత్తారు. కడెం పూర్తిస్థాయి నీటిమట్టం 700 అడుగులు కాగా , ప్రస్తుతం అది 696 అడుగులకు చేరింది. జూరాల జలాశయానికి కూడా 3 లక్షల క్యూసెక్కుల వరద నీరు వస్తుండగా, 41 గేట్లు ఎత్తి 2 లక్షల 86 వేల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. జూరాల పూర్తి నీటి నిల్వ 9.65 టీఎంసీలు కాగా, ప్రస్తుతం అది 5.77 టీఎంసీలకు చేరింది.

-EDITOR/PTC-Nalgonda

**KOMATI REDDY**

విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం చిత్తశుద్ధి తో ఉందని రోడ్లు , భవనాలు శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. నల్లగొండలో ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఆవరణలో నూతనంగా నిర్మిస్తున్న అదనపు తరగతి గదుల భవన సముదాయానికి , మున్సిపాలిటిలో నిర్మిస్తున్న మున్సిపల్ కౌన్సిల్ హాల్ కు మంత్రి శంకుస్థాపన చేశారు. అంతకముందు మంత్రి కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించారు.

PTC, NLG

**SIDDIPET-HARISH RAO**

సిద్దిపేట జిల్లాలోని జలాశయాల్లో నీళ్లు లేక, వర్షాలు రాక రైతులు ఆందోళన చెందుతున్నారని ఉన్నారని మాజీ మంత్రి , సిద్ధిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. రైతుల ఆవేదనను పరిగణనలోకి తీసుకుని మిడ్‌మానేరు నుంచి నీటిని పంపింగ్ చేసేలా అధికారులకు ఆదేశాలివ్వాలని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఆయన లేఖ రాశారు. గత సంవత్సరంతో పోలిస్తే జిల్లాలో సాగు విస్తీర్ణం తగ్గిందని , రాజకీయాలు పక్కనబెట్టి మిడ్ మానెర్

నుండి అన్నపూర్ణ రిజర్వాయర్, రంగనాయక సాగర్, మల్లన్న సాగర్, కొండ పోచమ్మ సాగర్లకు నీటిని పంపింగ్ చేసి, రైతులకు నీళ్లందించాలని హరీశ్ రావు మంత్రిని కోరారు.

EDITOR

**KHAMMAM**

ఖమ్మం ఆర్టీవో ఆఫీస్ లో పనిచేస్తున్న సుధాకర్ గుండె సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న సమయంలో వైద్యులు గుండె మార్పిడిని సూచించారు. దీంతో హైదరాబాద్ లో వైద్యులను సంప్రదించగా జీవన్ దాన్ పథకంలో నమోదు చేసుకోవాలని చెప్పారు. బ్రెయిన్ డెడ్ అయిన ఒక వ్యక్తి నుంచి గుండెని అందుకున్న వైద్యులు వెంటనే సుధాకర్ కు వైద్య పరీక్షలు నిర్వహించి గుండెను అమర్చారు. మళ్లీ కొత్త జీవితాన్ని ప్రారంభించిన సుధాకర్ , మా ఆకాశవాణి ప్రతినిధి ఫణికుమార్ తో మాట్లాడుతూ...

(BYTE)

పిటిసి, ఖమ్మం

**WARANGAL**

వరంగల్ నగర పరిధిలో అక్రమ నిర్మాణాల తొలగింపు ప్రక్రియ కొనసాగుతోంది. జిల్లా టాస్క్ ఫోర్స్ ఆధ్వర్యంలో రెవిన్యూ , ఇరిగేషన్, టౌన్ ప్లానింగ్ , పోలీసు అధికారులు ఈ ఉదయం వరంగల్ నగరంలోని కోట చెరువు, బంధం చెరువు, చిన్నవడ్డేపల్లి చెరువులలో FTL పరిధిలో ఉన్న అక్రమ నిర్మాణాలను తొలగిస్తున్నారు.

PTC, WARANGAL